

## ఎన్ బడవాండ్లపల్లిలో లోసుపరిపాలనలో తొలి అడుగు
## హాజరైన డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు

**విశ్వంభర, నల్లమాడ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం ఎన్ బడవాండ్లపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు వివరిస్తూ తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్, దీపం పథకం, యువతకు ఉద్యోగాలు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత పసుపు ప్రయాణం, త్వరలో అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్, మొదలగు పథకాలు గురించి వివరిస్తుంటే వారు ఎంతో సంతోషంతో మా పిల్లలకు తల్లికి వందనం దీపం పథకం ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందుతున్నాయని మేము సంతోషంగా ఉన్నామని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అందరికీ అందుతున్నాయని మేము సంతోషంగా ఉన్నామని, వీధిలైట్లు నీటి సమస్య ఉన్నదని నాయకులకు విన్నవించారు, అలాగే నాయకులు కూడా వారి సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే తక్షణమే స్పందించి వీధిలైట్లు, పైప్ లైన్ వేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, కొట్లో మంజూరెడ్డి, డి శివారెడ్డి, డీకే రమణ, కే ఆదినారాయణ,ఎం నరసింహులు, వై మోహన, ఎన్ అమర్నాథ్ , ఎం నరసింహులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



విశ్వంభర, ఆమనగల్లు: అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నర్సింహా పాల్గొన్ని కేకు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఖర్గే గారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, మాజీ ఎంపీపీ అనిత విజయ్, శ్రీనివాస్ రెడ్డి, అలీఓ, యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, సురేష్ నాయక్,కరీం NSUI రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, కుమార్ గౌడ్, పుసలి వెంకటేష్, శ్రీను నాయక్, బద్ది వెంకటేష్, రఫీ,వెంకట్ రెడ్డి, కాలే మల్లయ్య, రజాక్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా బీమ్ ఆర్మీ 10వ వార్షికోత్సవ వేడుకలు



**విశ్వంభర, ఎల్బీనగర్ :** మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు నక్క శరత్ కుమార్ ఆధ్వర్యంలో "భీమ్ ఆర్మీ" 10 వ వార్షికోత్సవం" వేడుకలు ఎన్టీఆర్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ 25 శాతం ఎస్ సి , ఎస్ టి ప్రజలకు ప్రయివేటు పాఠశాలలో ఉచిత విద్య అందించాలి. కళాశాలలో కార్పొరేట్ అధిక ఫీజులను నియంత్రించాలి అని అనుమతిలేని విద్యా సంస్థలను వెంటనే మూసివేయాలి అని డిమాండ్ చేశారు. డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జూలై 23 న 2025 'భారత్ బంద్' కు పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి కృష్ణ, మల్లేష్, బాల కోటేశ్, శ్రీశైలం, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధి
### - ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**విశ్వంభర, పరిగి:** ప్రజా పాలనలో అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లి, అడవి వెంకటాపూర్, మందిపాల్ విఠలాపూర్, చౌడపూర్, వీరాపూర్, కొత్తపల్లి తండా, చాకల్ పల్లి, పలు గ్రామాలలో సీసీ రోడ్లు, భవన నిర్మాణ పనులు నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మొదటి దశలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ,500 కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, సన్న బియ్యం ,రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, వంటి అనేక పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. మరో మూడు నెలల్లో మరో 3500 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ఐక్యమత్యంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ టు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య గౌడ్, దామోదర్ రెడ్డి, నరసింహ నాయక్, మాసయ్య, రాము, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన
# హామీలను నెరవేర్చాలని ప్లకార్డులతో భారీ ప్రదర్శన

**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

**విశ్వంభర, ఖమ్మం :** ఖమ్మం మయూరి సెంటర్ అమర వీరుల స్థూపం దగ్గర నుండి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేసుకుంటూ జడ్పీ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు . అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టియుజెఎసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా॥ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలియైనారు , మలి దశలో 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారు , శారీరకంగా , వృత్తి రిత్యా ఆర్థిక పరంగా అన్ని రకాలుగా నష్టపోయారని అన్నారు . ఇప్పటి ప్రభుత్వమైనా ఉద్యమకారులకు అన్ని రకాలుగా సహకరిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు . పది సంవత్సరాల బి.ఆర్.యస్ పాలన ఉద్యమకారులు ఆశలను వమ్ము చేసింది . తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉద్యమకారులకు , అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామిలు నేరవేర్చుతారనీ , కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకుని వస్తే అనాటి నుండి హామీలు అమలు చేస్తారని శ్రీమతి సోనియమ్మ రుణం తీర్చుకోవాలని కొండత ఆశతో ఎదురుచూస్తూన్నాము . కానీ మీరు ఫ్యూచర్ సిటీ , మూసీ సుందరీకరణ , రీజనల్ రింగ్ రోడ్డు , 6 గార్యంటీలు అందాల పోటీలంటూ వేలకోట్లు కేటాయిస్తున్నారు



. సంవత్సరాల తరబడి నిత్యం రోడ్ల మీదకెక్కి ఉద్యమాలు చేసి , ఒంటి మీద పెట్రోల్ పోసుకొని , నిప్పంటించుకోని , ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల కుటుంబాలకు , ఉద్యమకారులకు కొంతైనా న్యాయం చేశారా ? కే.సి.ఆర్ కుటుంబం అవసరం లేని , ఉపయోగం లేని ప్రాజెక్ట్ పేరుతో కమీషన్లు కోసం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి ఉద్యమకారులను విస్మరించారు . మీరూ ఆ బాటలోనే నడవద్దనీ , తక్షణమే ఉద్యమకారులకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఈ క్రింది డిమాండ్లను నిరవేర్చాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా ఉద్యమకారుల తరుపున కోరారు . మీరు మ్యానిఫెస్టో పెట్టిన డిమాండ్స్ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపుకార్డులు జారీ చేయాలి , తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు ప్రతినెల 30 వేల రూపాయల పెన్షన్ , తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్పాసులు మరియు హెల్త్ కార్డులు , ప్రభుత్వ పథకాలలో మరియు ఉద్యోగాలలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి , తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రీయాశీలకంగా పని చేసిన కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబల రామారావు, జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, అంగిడి బిక్షం, ఎస్కే ఫక్రుద్దీన్, తునికి పాటి చారి, ఉల్లోజు వెంకన్న, వి.రాజేష్ నాయక్, వడ్డబోయిన వెంకటేశ్వర్లు, కొమ్ము రమా, కే అరుణ, జంపాన, అంజయ్య, బాలికొండ పాపయ్య, తుడుం వీరబాబు, గూగులోతు మాంగ్యలాల్, గుమ్మ శాంతమ్మ, కాలింగి గురవయ్య, కుర్రి ముత్తయ్య, చాగంటి ప్రసాద్, బండి వెంకట్, పోలూరి రాము, ఎడవెల్లి శ్రీను, బయ్యారం శ్రీను, రామాంజనేయులు, శ్యామ్, ఉపేందర్, బొడ్డు నాగేశ్వరావు, మేరీ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలని పరిష్కరించాలి
### ఇన్ చార్జ్ కలెక్టర్‌ని కోరిన వైఎస్ఆర్ఎస్ యు నాయకులు

**విశ్వంభర, అనంతపురం :** విద్యా హక్కు చట్టం (ఆర్ టీ ఈ) 2009 లోని సెక్షన్ 12(1) సి కింద విద్యా సంవత్సరం 202425 లో ఉచిత సీటును జిల్లాలో ఉండే ప్రైవేటు పాఠశాల యాజమాన్యం నిరాకరించాయి. తత్ఫలితంగా 'తల్లికి వందనం' పథకం కింద రావలసిన రూ.13 వేల రూపాయలు నేరుగా పాఠశాల అకౌంట్లకు జమ చేస్తున్నారు. దీని ద్వారా సంభవించిన ద్వంద్వ నష్టంపై తక్షణ విచారణ చేపట్టాలి. ఆయా యాజమాన్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకి వారి తల్లితండ్రులకి న్యాయం చేయాలి. విద్యా సంవత్సరం ప్రారంభమైన వేళ విద్యాసంస్థలకు సంబంధించిన ఫిట్నెస్ లేని బస్సులను తనిఖీ చేయాలి. కాలం చెల్లిన బస్సులని సీజ్ చేయాలని వైస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇన్ చార్జి కలెక్టర్ శివ నారాయణ శర్మ కి సోమవారం నాడు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందని మండి పడ్డారు. మంత్రి నారా లోకేష్ అయనకి సంబందించిన శాఖలో పట్టు కోల్పోయి సఖల శాఖలకి షాడో



సీయం లా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యవస్థని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు .ప్రభుత్వ విద్య కుంటుపడిందన్నారు. జిల్లాలో విద్యార్థులకి రక్షణ అవసరమన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బస్సుల్లో సంఖ్యకి మించి విద్యార్థులతో ప్రయాణం చేయిస్తున్నారన్నారు.డ్రైవర్స్ కి డ్రైవింగ్ లైసెన్సో పాటు అనుభవం కలిగిన వారిని మాత్రమే డ్రైవర్లు గా నియమించుకునేలా చర్యలు తీసుకోవాలని ఇన్ చార్జ్ కలెక్టర్ ని శివ నారాయణ శర్మ ని కోరారు.జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, నగర అధ్యక్షులు కైలాష్ మాట్లాడుతూ విద్యావ్యవస్థ రాష్ట్రములో పూర్తిగా గాడి తప్పిందని విద్యార్థుల రక్షణ కూటమి ప్రభుత్వంలో కరువైందని బస్సుల విషయంలో ఇంచార్జ్ కలెక్టర్ గారు చొరవ తీసుకోవాలని విద్యార్థుల ఇక్కట్లని తొలగించాలని ప్రశ్నించే డిప్యూటీ సీఎం గారు గిరిజన విద్యార్థుల అత్యాచారాలు జరుగుతుంటే ఏ పూజలో ఉన్నారని విద్యార్థుల సమస్యల గురించి ప్రశ్నించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం నగర కార్యదర్శి ఫయాజ్,వంశీ నాయుడు,చంద్ర మౌళి, రాహుల్ రెడ్డి,రఫీ,పులి కార్తికేయ,శేఖర్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయం

**ఉప్పల వెంకటేష్ గుప్త**

**విశ్వంభర, ఎల్బీనగర్ :** ఆర్మీలో చేరి దేశ రక్షణచేసేందుకు ముందుకు వస్తున్న యువతకు ఉచిత ఆర్మీ ఫిజికల్ ఫిట్నెస్ శిక్షణ ఇస్తున్న దిల్ షుఖ్ నగర్ నందు ఆర్మీ ఫిజికల్ ఫిట్నెస్ అకాడమీ అభినందనీయమని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ డిప్యూటీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్త అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నందు నాయక్ ను అభినందించారు. సోమవారం దిల్ సుఖ్ నగర్ లో జి పుల్లారెడ్డి స్కూల్ ప్రాంగణంలో ఆర్మీ,పోలీస్ ఉద్యోగ అభ్యర్థులకు నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ ఆధ్వర్యంలో గ్లోబల్ హాస్పిటల్స్ నియో విసన్ ఐ హాస్పిటల్స్ సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. సుమారు 3వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ గుప్త మాట్లాడుతూ నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీ లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 2సంవత్సరా



లక్రితం 2500 మంది పోలీస్ జాబ్ ఆస్పిరెంట్స్ కు ఫిజికల్ ట్రైనింగ్ చేస్తే 600 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు, 60 మందికి పైగా ఉద్యోగాలు సాధించడం ట్రస్ట్ చైర్మన్ గా గర్వంగా ఉందని, ఇప్పుడు నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీలో ఆర్మీ ఆస్పిరెంట్స్ కు ఉచిత హెల్త్ చెకప్ ,ఐ చెకప్ చేసి ఫిజికల్ ఫిట్నెస్ ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వస్తున్న అకాడమీ డైరెక్టర్ నందు నాయక్ ను అభినందిస్తున్నన్నని, ఈ క్రమంలో ఎలాంటి సహాయమైన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి అందిస్తానని తెలిపారు.యువత పెడధోరణి కి పోకుండా సరైన అవగాహనతో శిక్షణ పొంది ఉద్యోగం సాధించి కుటుంబం ను,తల్లిదండ్రులను సంరక్షణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రాం దాస్, పుల్లారెడ్డి విద్యాసంస్థల చైర్మన్ విద్యా రెడ్డి, ప్రిన్సిపల్ జయ శ్రీ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో ముఖ్యం

**అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా**

**విశ్వంభర, బండ్లగూడ జాగీర్ :** పర్యావరణ పరిరక్షణకు చెట్లు ఎంతో ముఖ్యమని ఇంటర్నేషనల్ వైశ్య ఫడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారము ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్ జోన్ మహిళా విభాగ్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో ఘనంగా పర్యావరణ పరిరక్షణ గ్రీన్ ఇండియా లో భాగంగా చెట్లు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐవీఎఫ్ పర్యావరణ పరిరక్షణ కమిటీ కట్టుబడి ఉంటుంది అని అన్నారు. ప్రతి ఒక్క మహిళ వారి వారి ఇంటిలో చెట్లు నాటితే వచ్చే 3 నెలల వర్షాకాలంలో ఏపుగా పెరుగుతాయని అన్నారు.ఈ దేవాలయ ప్రక్కన ఉన్న ప్రాంగణంలో 5 సంవత్సరాల కింద నాటిన జమ్మిచెట్టు ఏపుగా పెరిగి ఉన్నాయి అని గుర్తుచేసి, ఈ దేవాలయం ప్రాంగణంలో జమ్మిచెట్టు, రాగిచెట్టు, వేపచెట్టు, పండ్ల మొక్కలను



నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషన్ వైశ్య ఫెడరేషన్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, అడ్వైసర్ మణిమాల, పి ఆర్ ఓ శ్వేత, ఐవీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీల శ్రీధర్, ఐవీఎఫ్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రెసిడెంట్ విశ్వనాథం సురేందర్, ఐవీఎఫ్ సోషల్ మీడియా ఇంచార్జి లక్ష్మీనారాయణ, ఆలయ వైస్ చైర్మన్ రామాంజనేయులు, ట్రెజరర్ వినోద్ కుమార్, చీఫ్ అకౌంట్స్ ఇంచార్జి వినయ్, ఫైనాన్స్ సెక్రెటరీ కేశవులు,ఆలయ సభ్యులు ,ఐవీఎఫ్ బండ్లగూడ జాగీర్ జోన్ ప్రెసిడెంట్ అన్నపూర్ణ, జనరల్ సెక్రెటరీ శిరీష, కమిటీ సభ్యులు సుందరి, రాజకళ,కల్పన, రాధ లక్ష్మీ, పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం పండ్లు పంపిణీ



**విశ్వంభర, ఎల్బీనగర్ ;** మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ద్వారా వృద్ధులకు అన్నదానం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ మాట్లాడుతూ వృద్ధులను అనాధలను మానసిక వికలాంగులను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత తీసుకొని దేశంలో ఆహారం లేక ఎంతో మంది మరణిస్తున్నారని అన్నారు. మానవసేవే మాధవ సేవ అని మదర్ థెరిస్సా చూపిన బాటలో అందరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ సభ్యులు చేపూరి సునీత, చేపూరి సింధు, భూతం వెంకటమ్మ, సందీప్, అరుణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనం తెలంగాణ ప్రాణం : చిలుక ఉపేందర్ రెడ్డి



**విశ్వంభర, ఎల్బీనగర్ :** ఆర్కె పురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ఫేజ్ 3లో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనం తెలంగాణ ప్రాణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు చిన్నం నర్సింహా, బర్మ చంద్రయ్య, జోగు ఐలయ్య, నర్సింహా, చిన్నం కృష్ణ, మంగ నర్సింహా, చిన్నం మల్లేష్, నానవాల జ్ఞానేశ్వర్, శేఖర్, శ్రీధర్ కురుమ, శ్రవణ్ కురుమ, క్రాంతి, చందు, భరత్, చెర్రీ తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆర్కే పురం నుండి నాగార్జునసాగర్ టూర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ వెల్ఫేర్ అసోసియేషన్ కల్చరల్ సెక్రటరీ ఎస్ రామచంద్రరావు జెండా ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కోఆర్డినేటర్ కిషోర్ కుమార్, శేఖర్ రెడ్డి ,నరసింహారెడ్డి, రాందాస్, కొండలరావు, హరిశంకర్, జయశ్రీ ,గీత యాత్రికులు పాల్గొన్నారు.
- విశ్వంభర, సరూర్‌నగర్



మిర్యాలగూడ పట్టణంలో కాకతీయ స్కూల్ దగ్గర నూతనంగా ప్రారంభించిన జెంజరి టైల్స్ బెల్లం టీ షాప్ ను టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్, టిఆర్ఎస్వి నాయకులు దేవకి సాయికిరణ్ గుప్తా, జానీ రఘు, అనిల్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్లకు రుచికరమైన టి అందిస్తే తప్పక ఆదరిస్తారని తెలిపారు. - విశ్వంభర, మిర్యాలగూడ